## అంకుర హాస్పిటల్‌లో అధునాతన వైద్య సౌకర్యాలు



4

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

గురువారం 10 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## వీర నారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా బహుజన బతుకమ్మ వేడుకలు

5



# బియ్యం దొంగలకు బిగుస్తున్న ఉచ్చు

- సీఎంఆర్ అక్రమార్కులపై కఠిన చర్యలకు రంగం సిద్ధం
- జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్
- అక్రమాలపై విచారణ పూర్తి
- రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు..
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్కదారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత రబీ, ఖరీఫ్ కు సంబంధించి రైతుల నుండి ధాన్య సేకరణ చేసిన పిదప ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, కస్టమ్ మిల్లింగ్ రైస్ ను తిరిగి ఇచ్చుటకు గాను జిల్లాలోని రైస్ మిల్లులకు వాటి వాటి సామర్థ్యం మేరకు ధాన్యం కేటాయింపులు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇట్టి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, తిరిగి ప్రజావసరాల నిమిత్తం బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉందని మిగతా 2లో..



## మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో జరిగే ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల సముదాయాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. పాలేరు నియోజకవర్గానికి మిగతా 2లో..

## రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలి

- మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

20వ డివిజన్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం 20వ డివిజన్, సాయి నగర్ లో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు రూ. 50 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 20వ డివిజన్ లో 3 సిసి రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేసిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో కూడిన రోడ్లు వేయాలని సూచించారు. ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున చెట్లు పెంచి గ్రీనరీ నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నూతనంగా నిర్మించే రోడ్ల



దగ్గర కూడా చెట్లు నాటేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 20వ డివిజన్ కార్పొరేటర్ బి. ప్రశాంత లక్ష్మీ, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం దొంగలకు బిగుస్తున్న ఉచ్చు

(మొదటి పేజీ తరువాయి..)

అదనపు కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏ మిల్లర్ వద్ద ఎంత ధాన్యం ఉంది, కస్టమ్ మిల్లింగ్ రైస్ కి ఎంత ధాన్యం ఇచ్చారు, ఇంకా ఎంత రావాల్సి ఉంది వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖ అధికారులపై వుందని అదనపు కలెక్టర్ తెలిపారు. గత నెల 24న చేపట్టిన తనిఖీల్లో కొన్ని మిల్లుల్లో కేటాయించిన ధాన్యం నిల్వలు లేనట్లుగా గుర్తించి, ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మిల్లులకు సంబంధించి సిఎంఆర్ రైస్ అందజేత, ధాన్యం నిల్వలపై పౌరసరఫరాల సంస్థ విచారణ జరపగా, అధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విచారణ పూర్తిచేసి విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. చట్ట ప్రకారం బాధ్యులపై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. సిఎంఆర్ ప్రక్కదారి పట్టించిన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం, విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపర చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చేసింది ఏమీ లేక.. మతం పేరుతో కాలయాపన...

- సిపిఎం నేత వై. విక్రమ్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** గత పది సంవత్సరాల మోడీ కాలంలో మానవుల ఆత్మస్థైర్యం దెబ్బ తీసి, దేశ ప్రజలు కోసం చేసింది ఏమీ లేక మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మోడీ కాలయాపన చేస్తున్నాడు అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ ఆరోపించారు. బుధవారం ఖమ్మం కూరగాయల మార్కెట్ రిక్షా వర్కర్స్ యూనియన్ సీపీఎం పార్టీ శాఖ మహాసభ బైపాస్ రోడ్ కూరగాయల మార్కెట్ లో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ తరతరాలుగా భారత్ దేశంలో అన్ని కులాలు, మతాలు, ఆచారాలు దేశ ప్రజలు ఎంతో ఐక్యంగా జరుపుకున్నారు అని, కానీ గత పది సంవత్సరాల కాలంలో మతాలు మధ్య బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ చిచ్చు పెట్టి ఆ మంటల పోదలో చలి కాచుకుంటూ ఓట్లు దండుకుంటున్నారు అని విమర్శించారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగాలను ప్రయివేటుకరణ చేసి దేశాన్ని ఆర్థికంగా దివాళా తీసే విధంగా ముమ్మరంగా ప్రయత్నాలు మోడీ చేస్తున్నారు అని, దేశంలో అసంత్రుప్తి రాకుండా మతాలు మధ్య అగ్గి రాజుకునే విధంగా తన రాజకీయ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది అని ఆరోపించారు. రామాలయం పేరుతో రాజకీయాలు చేసి చివరకు నూతన అయోధ్య రామాలయం నిర్మాణంలో కూడా వందల కోట్లు అవినీతి, నాసిరకం పనులకు పాల్పడ్డారు అని విమర్శించారు. రాబోయే కాలంలో బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ ఆందోళనలో పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని మోడీ విధానాలను ప్రజల ముందు ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జెల్లా ఉపేందర్, కోరే బీరప్ప, మోటే స్వామి , బి. ప్రభాకర్, నర్సయ్య , బి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద , ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాలను కలెక్టర్ పరిశీలించి, మంత్రుల పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా తొలి విడతలో జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద , ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద, మధిర నియోజకవర్గం సంబంధించి బోనకల్ మండలం లక్ష్మీపురంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాలు నిర్మిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో మంజూరైన సమీకృత గురుకులాలకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 11న ఉదయం 9 గంటలకు పాలేరు నియోజకవర్గం, 11 గంటలకు మధిర నియోజకవర్గం, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నియోజకవర్గంలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలం, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక, పైలాన్ ఫోటో, వీడియోలతో అవగాహన ప్రదర్శన కోసం ఎల్ఈడీ ప్యానెల్ ఏర్పాటు, త్రాగునీరు సౌకర్యం, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పన వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు వున్నారు.

## భాగం సేవా ఫౌండేషన్ ఎల్ఈడీ లైట్లు వితరణ

- నిర్విరామంగా సేవా కార్యక్రమాలు



**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి :** భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో కెవిఎం బజార్ ప్రజల విజ్ఞాపన మేరకు ఐదు ఎల్ఈడి లైట్లను భాగం రాకేష్ వితరణగా అందజేశారు. తమ కోరిక మేరకు ఎల్ఈడి లైట్లను అందజేసిన భాగం సేవా ఫౌండేషన్ వారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవ ఫౌండేషన్ తరపున గతంలోనూ ఆళ్ళపాడు, బోనకల్, గోవిందాపురం ఎల్ గ్రామాలలో ఎల్ఈడి లైట్లను వితరణగా ఇచ్చారు. నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మంద లక్ష్మయ్య, మర్రి అప్పయ్య, మరీదు సైదులు, వెంకయ్య ,గుడిద రామారావు ,మంద గోపి,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం



- మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇచ్చిన ప్రతి మాట, హామి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబం ధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి సత్యనారాయణ పురం టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు లతో కలిసి 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 36 లక్షల 4 వేల 176 రూపాయలను, అలాగే 92 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 32 లక్షల 29 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి కృషి చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమ పద్ధతిన అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ద్వారా ప్రభుత్వం అందించే సహాయం ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, ఖమ్మం రూరల్ మండల తహశీల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ మెంబర్‌గా అబ్దుల్ రహిమాన్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ప్రముఖ అంబేద్కర్ వాది, సామాజిక కార్యకర్త, స్నేహశీలి అయినటువంటి ఖమ్మం నగరం కు చెందిన షేక్ అబ్దుల్ రహిమాన్ " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " సంస్థ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబరు గా నియమితులయ్యారు. ఈ మేరకు పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు, చైర్మన్ డి . మాధవరావు అబ్దుల్ రహి మాన్ కు నియామక పత్రాలను జారీ చేశారు. ఈ సందర్భంగా రహిమాన్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి , పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర ఈసీ మెంబర్ గా నియమించడం పట్ల హర్షం ప్రకటిస్తూ వ్యవస్థాపకులు, చైర్మన్ అయినటువంటి మాధవరావుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో మంత్రి తుమ్మల పూజలు







**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి :** బుధవారం ఉదయం స్థానిక కన్యకా పరమేశ్వరీ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అంతకముందు జరిగిన కార్యక్రమంలో ఆలయ పూజారులు మంగళ వాయిద్యాల మధ్య వరివట్టం కట్టి, పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు... ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అందరినీ అమ్మవారు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావూరి సైదా, చావా నారాయణరావు, కమర్తపు మురళీ, ఆళ్ళ అంజిరెడ్డి, నల్లమల ఆనంద్, కొదుమూరి మధుసూదన్, వెన్న పండు, బూర్లే లక్ష్మీనారాయణ, బాణాల లక్ష్మణ్, కొప్పెర ఉపేందర్, యలనాటి కోటేశ్వరరావు, నల్లమోతు లక్ష్మయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసికఆరోగ్యం పట్ల శ్రద్ద చూ పించాలి:సి హెచ్ ఓ వివెంకటేశ్వర్లు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండల పరిధిలో పిహెచ్ సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆదేశాల మేరకు గురువారం జరిగే ప్రపంచ మానసిక ఆరోగ్యదినం పురస్కరించు కొని మధిర పల్లె దవఖాన ఎస్సి కాలనీ పరిధి లో 5వ అంగన్వాడీ కేంద్రం నందు ప్రజలుకు ప్రత్యేక అవగాహన శిభిరం ఏర్పాటు చేసి మానసిక ఆరోగ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసెర్ వడ్లముడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ యెక్క మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపించాలన్నారు. వత్తిడి, స్ట్రస్ తగ్గించు కోవాలని కోపం, ఆవేశ పూరితమైన విషయాలపై ఓర్పు కలిగి ఉండాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలీ మానస్ 14416 కార్యక్రమం ద్వారా ప్రత్యేక మానసిక వైద్య నిపుణులు ఏ ప్రజలైనా టోల్ ఫ్రీ నెంబర్ 14416 కాల్ చేస్తే ప్రత్యేక సలహాలు వైద్య సూచనలు ఇస్తారన్నారు.ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంను ఉచితంగా ఉపయోగించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖానా వైద్యురాలు జాహ్నవి, ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి ఎఎన్ఎమ్ వంగూరి విజయకుమారి, అంగన్వాడీ టీచర్స్ రాణి, వెంకటకుమారి ఆశా కార్యకర్తలు సమీప, ప్రశాంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్సిరెడ్డి పోటీ



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ ప్రతినిధి :** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో యుటిఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి తిరిగి పోటీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.జంగయ్య, చావరవి తెలియజేశారు నేడు స్థానిక యూటీఎఫ్ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో "టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలియజేశారు. గత ఐదున్నర సంవత్సరాలుగా ఉపాధ్యాయుల, అధ్యాపకుల, విద్యారంగ సమస్యల కోసమే కాకుండా, ప్రజాసమస్యల మీద కూడా అలుపెరుగని పోరాటం చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి లాంటివారు చట్టసభల్లో ఉండటం చాలా అవసరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గడిచిన కాలంలో ఎమ్మెల్సీ గా తనకు కేటాయించిన అభివృద్ధి నిధులను పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కేటాయించినట్లు వారు తెలియజేశారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో నల్గొండ నుండి హైదరాబాదు వరకు పాదయాత్ర నిర్వహించి సమస్యల తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కృషి చేశారన్నారు. 2018 పిఆర్సి సందర్భంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 30అఅతం వేతనాలు పెంపులో నర్సిరెడ్డి గారు కీలక భూమిక వహించారన్నారు. కేజీబీవీలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్ లోని సమస్యల పరిష్కారానికి, అదేవిధంగా ఉపాధ్యాయులకు 9 సంవత్సరాలుగా ప్రమోషన్స్, 6 సంవత్సరాలుగా బదిలీలు లేని సందర్భంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రికి, విద్యాశాఖ అధికారులకు పదే పదే ప్రాతినిధ్యాలు చేయడంతో పాటు, ఎస్సీటీఈ అధికారులతో మాట్లాడి "టెట్" విషయంపై వివరణ ఇప్పించి, ప్రమోషన్లు జరగడంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పాత్ర కీలకమన్నారు.

# ముస్లింల మనోభావాలు కించపరిచేలా వ్యాఖ్యలు సరికాదు..

**జామ మసీద్ కమిటీ అధ్యక్షులు ఎం.డి. షఫీయొద్దిన్...**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ముస్లీం ల ఆరాధ్య దైవమైన మహ్మద్ సల్లల్లాహు సల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్వామిజీ నరసింహ సరస్వతి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గార్ల జమా మసీద్ కమిటీ, ముస్లీం పెద్దలు బుధవారం గార్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులకు అందించిన ఫిర్యాదు ప్రతులను జమా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ షఫీయోద్దీన్ స్థానిక విలేఖరులకు అందించారు. కోట్లాదిమంది ముస్లింల మనోభావాలను కించపరిచే విధంగా నరసింహ సరస్వతి స్వామి మాట్లాడం సరైన విధానం కాదని, సరస్వతీ స్వామి పై చట్ట పరమైన పరమైన చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమా మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బుడాన్, సభ్యులు మహ్మద్ అక్తర్, షేక్ యాకుబ్ జానీ, మహ్మద్ హైమద్, మహ్మద్ ఖదీర్, ఎస్ కె యాకుబ్ పాషా, ఎస్ కె అబ్జల్, షమీ, షేక్ మదార్, షేక్ మౌలానా, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మార్కెట్‌లో బతుకమ్మ సంబరాలు



**ఇల్లందు, కెరటం న్యూస్ ప్రతినిధి:** భద్రాద్రి జిల్లా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ కార్యదర్శి ఈ.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత ఉనికిని తెలియచేస్తూ మాది అని గర్వంగా చెప్పుకునే తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ అన్నారు. ప్రకృతి సత్యం ఆ ప్రకృతిని దైవంగా భావించటం శివం అందంగా అలంకరించటం సుందరం. ఈ మూడింటి సమ్మేళనమే బతుకమ్మ పండుగ. ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత పరమార్థం ఉన్నాయి. బతుకునిచ్చిన అమ్మ, బతుకు నేర్పిన అమ్మ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు సాక్షంగా తల్లి బతుకమ్మ పండుగ నిలుస్తుందని అన్నారు. జీవన వైవిధ్యాన్ని కాపాడే ఈ పండుగ తెలంగాణ జీవనశైలిని విశిష్టతను ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి ఇల్లందు మార్కెట్ కమిటీ సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను భద్రాద్రి రాముల వారి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రెటరీ నరేష్ కుమార్, సిబ్బంది శ్రీనివాసరావు, లక్ష్మి, క్. విజయ, లక్ష్మయ్య, రంజిత్ మోహనరావు, మధు, రమేష్, హరికృష్ణ, శ్రీనివాస్, చందర్, కార్తీక్, రవి, సదా, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంకుర హాస్పిటల్‌లో అధునాతన వైద్య సౌకర్యాలు

- ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రజల ముందుకు
- 120 పడకలతో తల్లి పిల్లలకు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు
- ఖమ్మం గుమ్మంలో వెలసిన అంకుర నూతన హాస్పిటల్
- మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్





**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** అత్యుత్తమ, ఆధునాతన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందించేందుకు నూతన హంగులతో రూపు దిద్దుకున్నఅంకుర ఆసుపత్రి ప్రజల ముందుకు వచ్చిందని రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఖమ్మంలోని గొరిల్లా పార్క్ , సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన అంకుర హాస్పటల్ ను బుధవారం రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు, పిల్లలకు సంబంధించిన అంశాల్లో అంకుర ఆసుపత్రి ప్రత్యేకమైన వైద్య చరిత్ర కలిగి ఉందని తెలిపారు. అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ దేశవ్యాప్తంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటుగా మహారాష్ట్ర ఒడిస్సా రాష్ట్రాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో 14 కేంద్రాల్లో వైద్యసేవలు అందించడం గొప్ప శుభ పరిణామం అని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. వైద్య సేవలలో ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, హైదరాబాద్ తర్వాత అంతటి కీర్తిని ఖమ్మం పొందిందని, వైద్య రంగంలో ఖమ్మం హెల్త్ హబ్ గా తలపిస్తుందన్నారు. వైద్య రంగంలో అంకుర హాస్పిటల్ చేస్తున్న సేవలు మరుపు రానివ్వని, దశాబ్దాల కాలంగా హాస్పటల్ యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవ ను తలపించే విధంగా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం హర్ష దాయకం అన్నారు. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... అన్నీ బ్రాంచిల్లో మొత్తం 1800 పడకలు ఉన్నాయని, అందులో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా ఖమ్మంలో విశిష్ట సేవలు అందిస్తున్న అంకుర ఆసుపత్రి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందించాలన్న ఉద్దేశంతో నూతన భవనంలో 120 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సరికొత్త అత్యాధునిక సాం కేతికతతో అన్నీ వయస్సుల మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర బృందం నిరంతరం శ్రమిస్తుందన్నారు. డిజిటల్ పద్ధతిలో అంకుర సేవలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఖమ్మంలో 24 పడకల ఎన్ఐసీయు (నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్), 18 పడకల పీఐసీయు (పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) ఉన్నాట్లు తెలిపారు. వాటిద్వారా అకాల , నవజాత శిశువులకు అవసరమయ్యే అత్యంత క్లిష్టమైన సంరక్షణను అందించనున్నట్టు తెలిపారు. తమ ఆసుపత్రిలో నిపుణులైన శిశువైద్యులు, ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్టు, శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది క్లిష్టమైన సంరక్షణ సేవలు అందించేందుకు. 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు. ఖమ్మంలో కేంద్రంలో 3ఎం ఫెర్టిలిటీ సౌకర్యం ఉందన్నారు. సం తానోత్పత్తి విషయంలో ప్రపంచ సగటులను అధిగమించి అధిక విజయాల రేటును అంకుర కలిగి ఉందన్నారు. ఖమ్మంలో ఈ సదుపాయం ఉండటం అనేది ఇన్ఫెర్టిలిటీ నివారణలు కోరుకునే దంపతులకు ఒక వరంలా మారనుందన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా చైల్డ్– ఫ్రెండ్లీ, మహిళలు, గర్భిణీ స్త్రీలకు ప్రశాం తమైన వాతావరణంలో వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గర్భిణీ స్త్రీలు విలాసవంతమైన సౌకర్యవంతమైన సూట్లు, ఆధునాతన పిండం ఔషధ సంరక్షణ , అధిక–నాణ్యత గల ప్రినేటల్ , పెరినాటల్ కేర్ సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు. చైల్డ్ బర్తింగ్ క్లాసెస్, గర్భిణీ స్త్రీలకు యోగా, ఆహారం , బ్రెస్ట్ ఫీడింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు తమ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంకుర అసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రాకేష్ చల్లగుళ్ల, మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు, ఖమ్మం మేయర్ పోనుకొల్లు నీరజ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. సుబ్బారావు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, క్లస్టర్ మెడికల్ హెడ్ డాక్టర్ దుర్గాప్రసాద్, మెడికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను అమలు చేయకపోతే పోరాటమే

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరిక





**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 9 దుమ్ముగూడెం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆర్గారంటీల హామీలు అమలు చేయకపోతే ప్రజలను చైతన్యపరచి పోరాటం చేయక తప్పదని దుమ్ముగూడెం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ములకపాడు సిపిఎం పార్టీ కార్యాలయంలో లక్ష్మీనగరం 12వ శాఖ మహాసభ, అచ్యుతపురం 4వ శాఖ మహాసభ లు గుడ్ల తాతారావు, తెల్లం ధర్మయ్య ల అధ్యక్షతన జరిగాయి ఈ మహాసభలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తుంన్నా సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లు ఉచిత కరెంటు తప్ప మిగతా గ్యారంటీ పథకాలు అమ్ములు కావట్లేదని అన్నారు. లక్ష్మీ నగరం, అచ్యుతపురం గ్రామపంచాయతీలలో అంతర్గత రహదారులు డ్రైనేజీలు సౌకర్యాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, అన్ని వర్గాల్లోని అరులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, చదువుకున్న ప్రతి నిరుద్యోగికి ఉద్యోగాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన కోరారు ఈ మహాసభల ప్రారంభ సూచికంగా ముందుగా పార్టీ జెండాను లక్ష్మీనగరం మాజీ సర్పంచ్ సరియం రాజమ్మ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరరావు, లక్ష్మీనగరం నూతన శాఖ కార్యదర్శిగా ఎన్నికైన గుడ్ల రామ్మోహన్ రెడ్డి, అచ్యుతపురం నూతన కార్యదర్శిగా ఎన్నికైన గట్టుపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మహమ్మద్ బేగ్, గుడ్ల సాయి రెడ్డి, పూనెం శోభారాణి, పంపన శివరావు, సిద్ధి నరసింహారావు, తెల్లం నాగేశ్వరరావు, పాల్గొన్నారు

# సపోర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సహాయంతో పౌష్టిక పానీయం తదితర వస్తువులు పంపిణీ



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలం పరిధిలోని పినిరెడ్డి గ్రామంలో బుధవారం న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సపోర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ వితరణతో కొంతమంది పేదలకు పౌష్టిక పానీయం తదితర వస్తువులను అందించారు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొంతమంది అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి ఉచితంగా ఈ వస్తువులను అందించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గార్ల మండల నాయకులు, పివైఎల్ మండల్ నాయకులు జి ఉపేందర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలపను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 9 దుమ్ముగూడెం:** మండల పరిధి గౌరారం గ్రామంలో ఓ వ్యక్తి ఇంట్లో ఉన్న అక్రమ కలపను ఫారెస్ట్ అధికారులు బుధవారం సోదాలు చేసి పట్టుకున్నారు. గత కొద్ది రోజుల క్రితమే పైదిగూడెం పరిసర ప్రాంతంలో 102 వాహనంపై అక్రమ కల్ప తరలిస్తూ పట్టుబడింది. ఈ నేపథ్యంలో ఇదే తరహాలో అక్రమ కలప తరలించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతో ఎఫ్ డి ఓ సుజాత ఆధ్వర్యంలో గౌరవరం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో సోదాలు నిర్వహించారు ఈ సోదాలలో సున్నం ముత్తయ్య అనే వ్యక్తి ఇంట్లో తయారు చేసిన మంచాలు టేకు చెక్కలు మంచాలకు సంబంధించిన విడిభాగాలు లభించడంతో వాటిని వాటితోపాటు కలప కోత మిషన్ కటింగ్ మిషన్లను అధికారులు స్వాధీనపరుచుకున్నారు. స్వాదినపరుచుకున్న కలప వీటి విలువ 40000 వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. స్వాధీనపరచుకున్న అక్రమ కలపను యంత్రాలను భద్రాచలం కలప అడితి కేంద్రానికి తరలించారు ఈ సోదాలలో దుమ్ముగూడెం రేంజ్ అధికారి కమల డిఆర్ఓ శ్రీను పర్ణశాల సెక్షన్ %దీష్ట్రుుంఎుథితీ% నందా ,ఆదినారాయణ ఎఫ్ బి ఓ లు అన్నపూర్ణ భద్రమ్మ జోష్ణ లు పాల్గొన్నారు.

# వీర నారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా బహుజన బతుకమ్మ వేడుకలు






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు... వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బీ కే బజారులో బహుజన బతుకమ్మ వేడుకలను బుధవారం కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానితులైన డాక్టర్ కూరపాటి ప్రదీప్ సతీమణి డాక్టర్ ప్రీతి, న్యూస్ రీడర్ భారతి, ప్రముఖ డాక్టర్లు కె.వి కృష్ణారావు, విజయ్ చౌహన్ లు ఈ సందర్భంగా వీరనారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీకి పెద్ద ఎత్తున్న బహుజన బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు ప్రకటిస్తూ , అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ బద్రు నాయక్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షౌకత్, సమితి సలహాదారులు పుల్లూరి నాగయ్య సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ .నజీమా. జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఉపాధ్యక్షు రాళ్ల జ్యోతి, త్రివేణి , నాయకులు లలిత, విజయ, శ్రీదేవి, ఉష భవాని సుభద్ర విజయలక్ష్మి శైలజ సృజన జయమ్మ,నాగమణి, ఎస్సీ ఎస్సీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రవీంద్ర నాయక్,సాయి,నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ కోట మైసమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీజీపీ





**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి :** అక్టోబర్ 12వ తేదీ దసరా రోజు నుండి జరిగే కోట మైసమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్టు అడిషనల్ డీసీపీ ప్రసాద్ బుధవారం తెలిపారు. జాతరలో అవసరమైన బందోబస్తు ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు ఏసిపి ప్రసాద్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ సి పి తిరుపతిరెడ్డి, కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజా రామ్, ఈవో కే వేణుగోపాలాచార్యులు, ఆలయ అర్చకులు కైలాశర్మ తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా చెక్కును అందజేసిన కారేపల్లి ఎస్సై రాజారామ్ డీజీఎం సుధాకర్ ఆర్ఎం గంగయ్య




**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి :** కారేపల్లి మండలం పోలంపల్లి గ్రామవాసి తేజావత్ రవికుమార్ కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా చెక్కు పంపిణీ చేసిన కారేపల్లి బ్రాంచ్ మేనేజర్ బొజ్జ శ్రీను, తేజవత్ రవికుమార్ పోలంపల్లి గ్రామం కారేపల్లి మండలం 2021 డిసెంబర్ నెలలో 25000 ప్రీమియం తేజావత్ రవికుమార్ చెల్లించినాడు కట్టిన మూడు సంవత్సరాల తర్వాత బైక్ యాక్సిడెంట్ లో ప్రమాదవశాత్తు మరణించినాడు. వారి కుటుంబానికి నామిని తేజావత్ జ్యోతి కి 5,25,000రూపాయలు మరియు 2200 ప్రతి నెల పెన్షన్ ఏడు సంవత్సరాల వరకు మొత్తం రూపాయలు 7,09,800/ చెక్కును అందజేయడం జరిగింది. అదే గ్రామానికి చెందిన జర్పుల పిక్లా ప్రీమియం 19000 రూపాయలు మూడు సంవత్సరాలు చెల్లించినాడు ఆ తర్వాత బ్రెయిన్ స్ట్రోక్తో జులై 2024వ సంవత్సరం చనిపోయాడు. వారి కుటుంబానికి యామిని అయిన ధోనీకి 3,29,351/ రూపాయల చెక్కును అందజేయడం జరిగింది కారేపల్లి ఎస్సై రాజా రామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత బీమా ఇన్సూరెన్స్ తీసుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జెడ్పిటిసి జగన్ పోలంపల్లి సర్పంచ్ సక్రు మాజీ సర్పంచ్ బద్రు ఉసిరికాయలపల్లి సర్పంచ్ బన్సీలాల్ బ్రాంచ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.